నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

వరంగల్ హనుమకొండ

ఆదివారం 3 డిసెంబర్ 2023
SUNDAY, DECEMBER 3, 2023

WARANGAL HANUMAKONDA

పేజీలు : 8
PAGES



కౌంటింగ్ ఏర్పాట్లు, విధులపై ఎన్నికల అధికారులతో చర్చిస్తున్న వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి ప్రావీణ్య




ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో ఓట్ల లెక్కింపునకు సిద్ధం చేసిన టేబుళ్లు

అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు రంగం సిద్ధమైంది. ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లోని గోడౌన్లలో ఎలక్షన్ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. కేంద్రాల్లో అడుగడుగునా సీసీ కెమెరాలను బిగించారు. ప్రతి నియోజకవర్గానికి చెందిన ఓట్లను 14 టేబుళ్లపై కౌంటింగ్ చేయనుండగా, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు అదనపు టేబుళ్లు ఏర్పాటు చేశారు. నర్సంపేట నియోజకవర్గానికి 21, వర్ధన్నపేట 20, వరంగల్ తూర్పు 17, పశ్చిమ 18, పరకాలకు 17 రౌండ్లలో ఓట్లు లెక్కించనున్నారు. ప్రతి టేబుల్‌కు ఒక కౌంటింగ్ ఏజెంట్‌ను కేటాయించారు. ఆదివారం ఉదయం 7 గంటల వరకే వీరిని లోపలికి అనుమతించనున్నారు. 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభం కానుండగా, కౌంటింగ్ సెంటర్ల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను శనివారం వరంగల్, హనుమకొండ జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు ప్రావీణ్య, సిక్తా పట్నాయక్ పరిశీలించారు. సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు, సిబ్బందికి కౌంటింగ్ నిర్వహణపై పలు సూచనలు చేశారు. *- వరంగల్ (నమస్తేతెలంగాణ)/ హనుమకొండ, డిసెంబర్ 2*

# నేడే కౌంటింగ్

## ఎనుమాముల మార్కెట్‌లో ఏర్పాట్లు పూర్తి

- ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో సీసీ కెమెరాలు
- ప్రతి నియోజకవర్గంలో 14 టేబుళ్లపై కౌంటింగ్..
- పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు అదనపు టేబుళ్లు
- నర్సంపేటలో 21, వర్ధన్నపేటలో 20, వరంగల్ తూర్పులో 17, పశ్చిమలో 18, పరకాలలో 17 రౌండ్లలో ఓట్ల లెక్కింపు
- ప్రతి టేబుల్‌కు ఒక కౌంటింగ్ ఏజెంట్
- 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభం
- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్లు ప్రావీణ్య, సిక్తా పట్నాయక్

2లో




వరంగల్ పశ్చిమ రిటర్నింగ్ అధికారి రిసెప్షన్ సెంటర్




ఎలక్షన్ సిబ్బంది ట్రైనింగ్ సెంటర్

### విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు

- ఎన్నికల నిబంధనలు అందరూ పాటించాలి
- పోలీసులకు అన్ని పార్టీలు సహకరించాలి
- మార్గదర్శకాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా

8



### పొరపాట్లు జరుగకుండా చూడాలి

- ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలి
- కౌంటింగ్ వివరాలు ఎప్పటికప్పుడు మీడియా సెంటర్‌కు అందజేయాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్
- కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

6

